# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 340 | పేజీలు: 4 | వెల: రూ.4/- | గురువారం 17 జూలై 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## గుహలోనే బిడ్డకు జననం

గోకర్ణ, జులై 16 (నమస్తే ఉదయం)



పూజలు, ధ్యానం చేసుకుంటూ అడవిలో ఆధ్యాత్మిక జీవితం కర్ణాటకలోని గోకర్ణ సమీపంలోని ఓ గుహలో ఇద్దరు పిల్లలతో కనిపించిన రష్యన్ మహిళ నీనా కుటినా అలియాస్ మోహి (40) గురించి ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. గోవాలోని ఓ గుహలో ఆమె ఓ బిడ్డకు జన్మనిచ్చినట్టు తెలిసింది. ఆ తర్వాత నగర ప్రాంత గందరగోళానికి దూరంగా, గుహలో పూజలు, ధ్యానం చేస్తూ ప్రశాంతంగా ఆధ్యాత్మిక ఏకాంతంలో గడిపారు.




# రైతులకు శుభవార్త

### 3 కీలక నిర్ణయాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం

న్యూఢిల్లీ, జులై 16 (నమస్తే ఉదయం)

ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన బుధవారం ఆయన నివాసంలో జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో మూడు కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. దేశ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ, పునరుత్పాదక ఇంధన రంగాన్ని బలోపేతం చేసే దిశగా కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది.

ఈ భేటీలో పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని కేబినెట్ ఆమోదించింది. ఈ పథకం ద్వారా దేశ వ్యాప్తంగా ఉన్న 1.70 కోట్ల మంది అన్నదాతలకు ప్రత్యక్షంగా లబ్ధి చేకూరనుంది. కేంద్ర కేబినెట్ నిర్ణయాల గురించి కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.

**ప్రధానమంత్రి ధన్-ధాన్య కృషి యోజన**

కేంద్ర మంత్రివర్గం "ప్రధానమంత్రి ధన్-ధాన్య కృషి యోజన" ను 2025-26 నుండి ఆరు సంవత్సరాల కాలానికి ఆమోదించింది. ఈ పథకం ద్వారా 100 వ్యవసాయ

..మిగతా 2లో

# బనకచర్ల విషయం చర్చకు రాలేదు

### ఆ చంద్రబాబుతో భేటీ అనంతరం మీడియాతో రేవంత్ రెడ్డి!

### నీటి వ్యవహారాలపై ఢిల్లీలో తెలుగు సీఎంల భేటీ



హైదరాబాద్‌లో గోదావరి బోర్డు, అమరావతిలో కృష్ణా నదీ నిర్వహణ బోర్డు

జల జగడాలపై కేంద్రం ఉన్నత స్థాయి కమిటీకి అంగీకారం

నీటి లెక్కల కోసం టెలిమెట్రీ వ్యవస్థ

శ్రీశైలం ప్రాజెక్టుకు సత్వరమే మరమ్మతులు

కేంద్ర మంత్రి పాటిల్ అధ్యక్షతన తెలుగు సీఎంల భేటీ

న్యూఢిల్లీ, జులై 16 (నమస్తే ఉదయం)

శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులు, రక్షణ చర్యలతో పాటు కృష్ణా, గోదావరి జలాలు, బనకచర్లపై కమిటీ ఏర్పాటుకు తెలుగు రాష్ట్రాల సీఎంలు అంగీకారం తెలిపారు. దిల్లీలోని జలశక్తి కార్యాలయంలో కేంద్రమంత్రి పాటిల్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రాలు వేరు అయినా తెలుగుజాతి అభివృద్ధి కోసం ముందుకుసాగాలని నిర్ణయం తీసుకున్నారు. గోదావరి-బనకచర్ల అనుసంధానం అజెండాగా: రిజర్వాయర్ల వద్ద టెలీమెట్రీల ఏర్పాటుకు రెండు రాష్ట్రాలూ అంగీకారం

..మిగతా 2లో

# ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తున్నాం

### దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట, జూలై 16(నమస్తే ఉదయం)ప్రజా ప్రభుత్వం ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి అన్నారు.బుధవారం పట్టణ కేంద్రంలో కొత్తకోట,మదనాపురం మండలకు సంబంధించి గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రాయల్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాలకు దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి,వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి తో కలిసిహాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు సుమారు నాలుగు లక్షల రూపాయల నిధులను విడుదల చేసిందని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులు గా చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. మహిళల సంఘాలను రైల్వే స్టేషన్ లో క్యాంటీన్లను,పెట్రోల్ బంకుయజమానులుగాఅ భివృద్ధిచేస్తామన్నారు.ప్రభుత్వ రంగాలను అభివృద్ధిబాటలోపురోగమించేందుకుమహిళాల భాగ స్వామ్యం కీలకం అన్నారు.మహిళలకు ప్రాధాన్యం కల్పిస్తూ ఉచిత బస్సు ప్రయాణం, మహిళలచే ఆదర్శ్ పాఠశాలల మౌలికవసతుల కల్పన, దేవరకద్రలో రెండు మండలాల కలిపి ఒడ్డిలేని రుణాలను 3.44 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, అనేక కార్యక్రమాలు




చేపట్టడం ద్వారా మహిళాల అభ్యున్నతికి కృషి చేస్తున్నామన్నారు.ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ అధికారులు సమస్యల ను పరిష్కరించేందుకు ప్రజల వద్దకు వ స్తున్నారున్నారు. గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించి భూసమస్యలను పైసా ఖర్చు లేకుండా పరిష్కారిస్తున్నామన్నన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో దేవరకద్ర నియోజకవర్గం విద్యా,వైద్య రంగాల ను బలోపేతం దిశగా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మదనపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, డిఆర్డిఏ జిల్లా అధికారి ఉమాదేవి, మున్సిపల్ చైర్మన్ సైదయ్య, తాసిల్దార్ వెంకటేశ్వర్లు, బీచుపల్లి, బోయెజ్, కృష్ణారెడ్డి, మేస్త్రి శ్రీనివాసులు, వేముల శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మిషేక్,సుభాష్,భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



### మహిళలు రాజకీయాల్లో రాణించేందుకు

# మహిళా నాయకత్వ శిక్షణ శిబిరాలు

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్

వరంగల్ జూలై 16, (నమస్తే ఉదయం బ్యూరో): వరంగల్ నగరంలోనిహన్మకొండ హంటర్ రోడ్డు డీ -కన్వెన్షన్ హాల్ లో ఉమ్మడి జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన అభినేత్రి మహిళా నాయకత్వ శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ పాల్గొని కాంగ్రెస్ పార్టీ జెండాని ఆవిష్కరించారు.తొలుత యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళలు ఎమ్మెల్యే నాగరాజు కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూరాబోయే రోజుల్లో మహిళలు మగవారికి ధీటుగా రాణించేందుకే మహిళలకు అధినేత్రి మహిళా నాయకత్వ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారన్నారు. ప్రతి ఒక్కరూ ఏ శిక్షణా శిబిరంలో వారు చెప్పే సలహాలు సూచనలు పాటించి రాబోయే రోజులో సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి తదితర ఎన్నికల్లో నిలబడి విజయం సాధించేందుకు ఈ శిక్షణ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని లక్ష్యంతోనే కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని దృఢ సంకల్పంతో అనేక సంక్షేమ పథకాలను తీసుకొస్తూ వారిని అభివృద్ధి చేస్తూ ముందుకు వెళ్తున్నారన్నారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి మన వరంగల్ జిల్లాకే ఇద్దరు మహిళా మంత్రులు సీతక్క, సురేఖక్క తో పాటు చాలామంది మహిళలను ప్రజాప్రతినిధులుగా తీర్చి దిద్దిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో 50 నుంచి 60 శాతం సీట్లను మహిళలకు కేటాయిస్తానని సభాముఖంగా సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారన్నారు. మహిళలందరూ శిక్షణ కేంద్రంలో వారు చెప్పే విషయాలను విని ప్రజాప్రతినిధి అయ్యేందుకు లక్షణాలను అలవాటు చేసుకోవాలని పలు సూచనలు సలహాలు చేశారు.ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి, జాతీయ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ సాగరిక రావు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్, పరమేష్, కరుణాకర్, క్రాంతి కుమార్, తో మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ స్థానాలు ఖరారు

### త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్

### ఎంపిటిసి, జడ్పీటిసీ స్థానాల ఖరారు

### రాష్ట్రంలో మొత్తం 31 జడ్పీ స్థానాలు

### 566 ఎంపీపీ, జడ్పీటీసీ, 5,773 ఎంపీటీసీ స్థానాలు

హైదరాబాద్, జులై 16 (నమస్తే ఉదయం)




తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల సమయం దగ్గర పడుతోంది. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది ఈ నేపథ్యంలో జడ్పీ, ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ స్థానాలను తెలంగాణ ప్రభుత్వం నిర్ధారించింది. ఈ మేరకు స్థానాలను ఖరారు చేస్తూ ప్రభుత్వ జీవో జారీ చేసింది. ఈ మేరకు పంచాయతీ సిబ్బందికి కీలక ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతున్న క్రమంలో జడ్పీ, ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ స్థానాలను రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసింది. ఈమేరకు జీవో జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్రంలో జడ్పీలు 31, ఎంపీపీలు 566, జడ్పీటీసీలు 566, ఎంపీటీసీలు 5,773, గ్రామ పంచాయతీలు 12,778, వార్డులు లక్షా 12 వేలుగా ఉన్నాయి. ఈ క్రమంలో తెలంగాణ వ్యాప్తంగా జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎంపీపీల స్థానాల్లో ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పంచాయతీ సిబ్బంది అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలని, సామగ్రిని రెడీ చేసుకోవాలని సర్కార్ సూచనలు చేసింది. అయితే తెలంగాణలో గతంతో పోల్చితే ఎంపీటీసీల సంఖ్యను కుదించింది రాష్ట్ర ప్రభుత్వం. ఇంతకు ముందు కంటే 44 స్థానాలను తగ్గిస్తూ 5773 ఎంపీటీసీ స్థానాలను ఖరారు చేసింది స్టేట్ ఎలక్షన్ కమిషన్. ఈ లిస్టులో అత్యధికంగా నల్గొండ జిల్లాలో 353, అతి తక్కువగా ములుగు జిల్లాల్లో 83 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ఆగస్టులో ఎన్నికలు నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఆర్డినెన్స్ ను తయారు చేసిన ప్రభుత్వ దాన్ని ఆమోదం కోసం ఇప్పటికే గవర్నర్ వద్దకు పంపింది.

# కెవిపిఎస్ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయండి



గద్వాల జిల్లా ప్రతిని, జూలై 16(నమస్తే ఉదయం) సూర్యాపేటలో జరిగే కెవిపిఎస్ రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ. పరంజ్యోతి, కర్రెప్ప పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని స్థానిక సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం సామాజిక,రాజకీయ శిక్షణ తరగతులు జూలై 22, 23, 24, తేదీలలో మూడు రోజులపాటు సూర్యాపేటలో జరగనున్నాయని తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు రాష్ట్రవ్యాప్తంగా 400 మంది ఎంపిక చేసిన కార్యకర్తలు హాజరవుతారని అన్నారు. ఈ శిక్షణ తరగతులలో వివిధ సామాజిక, రాజకీయ, ఆర్థిక అంశాలపై అవగాహన కల్పిస్తారని, శిక్షణ తరగతులకు జోగులాంబ గద్వాల జిల్లా కార్యకర్తలు కూడా అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు గట్టు మారెన్న మాట్లాడుతూ బిజెపి రూపంలో భారత రాజ్యాంగానికి తీవ్రమైన ముప్పు ఏర్పడుతున్నదని, రాజ్యాంగ పరిరక్షణ కోసం దళితుల ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.రిజర్వేషన్ లను రద్దుచేసి, దళితులను బానిసలుగా చేసే ఆర్ఎస్ఎస్ మనువాద విధానాలకు, కుట్రలకు వ్యతిరేకంగా అంబేద్కర్ స్ఫూర్తితో దళితులు చైతన్యం కావాలని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా గురుకులాలు కేజీబీవీలలో జరుగుతున్న మారణాలకు గల కారణాలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వసతి గృహాలు,గురుకులాల్లో కేజీబీలలో కనీస వసతులు లేకపోవడం,కలుషితమైన ఆహారం,ప్రభుత్వ అసమర్ధ పాలన విధానాలు వెరసి విద్యార్థుల పాలిట శాపాలుగా మారాయని అన్నారు. తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వసతి గృహాలు,కేజీబీవీలు గురుకులాల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు రక్షణ కల్పించడంలో,కుల దూరంకార హత్యల నివారణలో ప్రభుత్వం దారుణంగా విఫలమైందని విమర్శించారు.కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రోత్సాహం అందించడంలో ప్రభుత్వం తాత్సరం చేయడం సరైనది కాదని అన్నారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న %ంఎ ర్% అట్రాసిటీ కేసుల విచారణను వేగవంతం చేసి బాధితులకు న్యాయం చేయాలని, లేని పక్షంలో కేవీపీయస్ ఆధ్వర్యంలో ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. అనంతరం శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు రాజులు విజయ్ కుమార్ ఎల్కుర్ సవారన్న కొరిపాడు మధు తదితరులు పాల్గొన్నారు.



# సంజీవయ్య ఆశయాలను కొనసాగిద్దాం

## క్రీడాకారులకు గద్వాల హమాలీ కార్మికులకు జెర్సీల పంపిణీ

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 16(నమస్తే ఉదయం) జిల్లా కేంద్రంలోని ఫుట్బాల్ గ్రౌండ్లో సంజీవయ్య ఆరో వర్ధంతి సందర్భంగా గద్వాల్ ఫుట్బాల్ అసోసియేషన్ , ప్రవీణ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సంజీవయ్యకు నివాళులర్పించారు.. ఈ సందర్భంగా జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు బండల వెంకటరాముల మాట్లాడుతూ... నేటితరం క్రీడాకారులు సంజీవైన స్ఫూర్తిగా తీసుకొని రాణించాలని అన్నారు సంజీవయ్య రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు ఫుట్బాల్ అసోసియేషన్కు ఎన్నో పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిన ఘనత ఆయనకు దక్కిందన్నారు.. అనంతరం ఫుట్బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బండల వెంకట రాములు, విశ్వ భారతి స్కూల్ కరస్పాండెంట్ పి.త్యాగరాజు, పి.తిరుమల్,ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ సభ్యులు కలిసి క్రీడాకారులకు పట్టణంలోని హమాలి కార్మికులకు జెర్సీల న పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వి విజయకుమార్ ప్రవీణ్ సేవా సమితి అధ్యక్షులు ఇండికా శివ సీనియర్ క్రీడాకారులు డి వై ఎస్ ఓ పి జితేందర్ తిరుమలేష్ జగన్ పాండు వెంకట్ రెడ్డి డిటిడిసి నరసింహ, ప్రశాంత్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి , నల్లన్న, జాడే శ్రీను హరి గౌడు హలీం పులి విజయ్ ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ నాగేష్ ,మురళి ,అశోక్ నాగరాజు ,ఉదయ్ ,వెంకటేష్ ,పరమేష్ తదితరులున్నారు.





రైతులకు ఆయిల్ పామ్ పంటపై అవగాహన కల్పిస్తున్న హార్టికల్చర్ ఆఫీసర్ రాజశేఖర్

# ఆయిల్ పామ్ పంటకు ప్రభుత్వం నుండి బారి సబ్సిడిలు

## జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎంఏ అక్బర్

## ఆయిల్ పామ్ సాగు పై అవగాహన కార్యక్రమం

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 16(నమస్తే ఉదయం)ఆయిల్ పామ్ పంట కు ప్రభుత్వం బారి సబ్సిడి లు అందజేస్తుందని జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎంఏ అక్బర్ తెలిపారు. బుధవారం గద్వాల మండలం గోనుపాడు గ్రామ పరిధిలో పామ్ ఆయిల్ సాగు పై జిల్లా ఉ ద్యాన , పట్టు పరిశ్రమల శాఖ అధికారి ఎం ఏ అక్బర్ అవగాహన కార్యక్రమం చేపట్టారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుకు ఆయిల్ పామ్ పంట తో ఎంతో లాభదాయకంగా ఉంటుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా గద్వాల డివిజన్ ఉద్యాన అధికారి ఎం రాజశేఖర్ మాట్లాడుతూ... రైతులకు ఆయిల్ పామ్ సాగు పై శాస్త్రీయ అవగాహన కల్పిస్తూ రైతులకు గల సందేహాలకు, సమస్యలకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి ఇందుజ ,టి.జి. ఆయిల్ ఫెడ్ గద్వాల ఫీల్డ్ ఆఫీసర్ శశిధర్ గౌడ్, రైతులు పాల్గొన్నారు.



# ఉమ్మడి రాష్ట్రల బార్ కౌన్సిల్ మెంబర్‌కి ఘన సన్మానం

కొత్తకోట జులై 16( నమస్తే ఉదయం.) తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్టాల హైకోర్ట్ బార్ కౌన్సిల్ మెంబర్ భైరపాక జయాకర్ ను వనపర్తి సీనియర్ సివిల్ కోర్ట్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ మునగారి కృష్ణ ఆధ్వర్యంలో కొత్తకోటలో ఘన స్వాగతం పలికారు. కొత్తకోట మండలం ఆమడబాకుల స్టేజి దగ్గర ఉన్న సాయిరాం రెస్టారెంట్ లో వారిని కలుసుకొని దళిత జర్నలిస్టుల పోరం రాష్ట్ర వర్కింగ్ కార్యదర్శి ధనుష్ శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం న్యాయసేవలపై సుదీర్గంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు యాదగిరి,సురవరం రవీందర్, సమీర్, రాంబాబు, రాకేష్, వికాస్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.



# చోరీ కేసు ఛేదన.. బంగారు ఆభరణాలు స్వాధీనం

## రూ. 1.5 లక్షల నగదు, వెండి ఆభరణాలు, వాహనాలు స్వాధీనం

శాంతినగర్, జూలై16(నమస్తే ఉదయం)శాంతినగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ బంగారు దుకాణంలో ఆభరణాల చోరీ కేసును పోలీసులు ఛేదించారు. చోరీ కేసులో ఒకరి అరెస్టు చేసి, సుమారు 1.50 లక్షల నగదు, విలువైన నగలను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం శాంతినగర్ సర్కిల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గద్వాల సీఐ టాటా బాబు మాట్లాడుతూ....శాంతినగర్ లో ఉన్న శ్రీనివాస జ్యూవెల్లెర్స్ దుకాణంలో జూలై 3న దొంగతనం జరిగింది. "అటెన్షన్ డైవర్షన్" ద్వారా దుకాణంలో ఉన్న బంగారు, వెండి ఆభరణాలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. దొంగతనానికి పాల్పడిన సంఘటనపై బాధితుడు గుజరాతీ శ్రీనివాసులు శాంతినగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు షాపులోని ఉన్న నగదు మరియు వెండి ఆభరణాలతో ఉన్న బ్యాగును అపహరించి పారిపోయారని ఫిర్యాదు చేశారు. శాంతినగర్ సీఐ టాటా బాబు ఎస్ఐ నాగశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టారు. గుంటూరు జిల్లా పల్నాడు కు చెందిన బోగిరి రవి గతంలో కూడా పిక్ పాకెటింగ్, దొంగతనాల కేసుల్లో జైలుకెళ్లిన పునరావృత నేరస్తుడిగా ఉన్నట్లు విచారణలో వెల్లడైంది. ఒరిస్సా జిల్లాకు చెందిన సోను, పాలపర్తి శివ, పాలపర్తి ప్రవీణ్ తో కలిసి ముఠాగా ఏర్పడి నేరాలకు పాల్పడుతున్నట్లు దర్యాప్తులో తేలింది. సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించగా బోగిరి రవి ని అదుపులోకి తీసుకుని విచారించగా... తామే ఈ దొంగతనానికి పాల్పడినట్లు అంగీకరించారు. నిందితుడిని నుంచి రూ. 1,50,000 నగదు, 1 వెండి బార్ (841 గ్రాములు), 5 జతల వెండి పాదపట్టీలు (389 గ్రాములు), 2 పల్సర్ బైకులు (ఒకటి నంబరు ప్లేట్ లేని వాహనం) స్వాధీనం చేసుకున్నారు. సోను, పాలపర్తి శివ, పాలపర్తి ప్రవీణ్ లు ప్రస్తుతం పరారీలో ఉన్నారని, వారిని పట్టుకునేందుకు ప్రత్యేక గాలింపు చర్యలు చేపట్టినట్లు సీఐ టాటా బాబు వెల్లడించారు.

# బనకచర్ల విషయం చర్చకు రాలేదు

మొదటి పేజీ తరువాయి...

తెలిపాయి. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో జలశక్తి శాఖ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్‌పాటిల్ ఆధ్వర్యంలో జరిగిన భేటీలో చంద్రబాబు, రేవంత్‌రెడ్డితో పాటు రెండు రాష్ట్రాల నీటిపారుదలశాఖ మంత్రులు, అధికారులు పాల్గొన్నారు. గంటన్నరపాటు వివిధ అంశాలపై చర్చించారు. గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు అనుసంధానం సింగిల్ పాయింట్ అజెండాగా ఏపీ, 13 అంశాలను తెలంగాణ ప్రతిపాదించాయి. ఇరు రాష్ట్రాలు తమ వాదనలను కేంద్రం ముందు వినిపించాయి.

అమరావతిలో కృష్ణా బోర్డు: శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులు, రక్షణ చర్యలపై ఇరు రాష్ట్రాలూ చర్చించాయి. ప్రాజెక్టును కాపాడుకోవటానికి నిపుణుల సూచనలు పాటించాలని నిర్ణయించారు. రిజర్వాయర్ల నుంచి కాలువల్లోకి వెళ్లే చోట్ల టెలీమెట్రీల ఏర్పాటుకు ఇరురాష్ట్రాల అంగీకారం తెలిపినట్లు మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. అలానే కృష్ణా బోర్డును అమరావతిలో ఏర్పాటు చేయటంతో పాటు గోదావరి బోర్డును హైదరాబాద్‌లో కొనసాగించాలని భేటీలో నిర్ణయించారు. దీనికోసం అవసరమైతే మరోసారి సమావేశం కావాలని భేటీలో నిర్ణయించినట్లు మంత్రి నిమ్మల వెల్లడించారు.

వృథాగా కలిసే జలాలే వినియోగం: పోలవరం–బనకచర్ల లక్ష్యాలను వివరణ అజెండాగా సమావేశంలో ఏపీ వాదనలు వినిపించింది సముద్రంలో వృథాగా కలిసే జలాలే వినియోగిస్తామని వివరించింది. గోదావరిలో వందేళ్ల సరాసరి ప్రవాహాల గణాంకాలపై ఏపీ అధికారులు వివరణ ఇచ్చారు. ఏటా 3 వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని బనకచర్ల ద్వారా గరిష్ఠంగా 200 టీఎంసీలే తరలిస్తామని తెలంగాణకు వివరించారు. బనకచర్ల వల్ల ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం ఉండదని 11 ఏళ్లుగా తెలంగాణలో కట్టిన ఏ ప్రాజెక్టుకూ అభ్యంతరం చెప్పలేదని విషయాన్ని భేటీలో ప్రస్తావించారు.

2 రాష్ట్రాలు గొడవలు పెట్టుకోవాలని చూస్తున్నారు: కేంద్ర జలశక్తి మంత్రి భేటీలో ఏపీ నుంచి బనకచర్ల కడతామన్న ప్రతిపాదన రాలేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బనకచర్ల అంశంపై ఈ భేటీలో అసలు చర్చ జరగలేదని అన్నారు. ఈ భేటీలో నాలుగు అంశాలపైనే చర్చించామని వాటిపైనే నిర్ణయం తీసుకున్నామని అన్నారు. ఏపీ, తెలంగాణ గొడవలు పెట్టుకోవాలని కొందరు చూస్తున్నారని వివాదాలు లేకుండా సమస్యలు పరిష్కరించుకోవడమే మా ఎజెండా అని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు.

# రైతులకు శుభవార్త

మొదటి పేజీ తరువాయి...

జిల్లాలను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ పథకం నీతి ఆయోగ్ 'ఆకాంక్ష జిల్లాల' కార్యక్రమం నుంచి ప్రేరణ పొందింది, అయితే ఇది ప్రత్యేకంగా వ్యవసాయం, దాని అనుబంధ రంగాలపై దృష్టి సారిస్తుంది.

**పథకం లక్ష్యాలు:**

వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం.
పంట వైవిధ్యాన్ని ప్రోత్సహించడం.
సుస్థిర వ్యవసాయ పద్ధతులను అనుసరించడం.
పంచాయతీ, బ్లాక్ స్థాయిలో నిల్వ సౌకర్యాలను పెంచడం.
నీటిపారుదల వ్యవస్థను మెరుగుపరచడం.

# మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే నాగరాజు

## మహిళా స్వయం ఉపాధి సంఘాలకు 54 కోట్ల 53 లక్షల రూపాయల విలువ గల చెక్కులను అందజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

## నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి



వరంగల్ జూలై 16 ( నమస్తే ఉదయం బ్యూరో):వరంగల్ నగరంలోని హన్మకొండ లోని అంబేద్కర్ భవన్ లో ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికివర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు, హసన్ పర్తి మండలాల పరిధిలోని స్వయం సహాయక సంఘాలకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, సెర్ఫ్ ఆధ్వర్యంలో వడ్డీలేని రుణాలు, బ్యాంక్ లింకేజీ, ప్రమాదభీమా, రుణభీమా, మహి ళా సంఘాల ద్వారా నడుపుతున్న ఆర్టీసి బస్సుకు అద్దె చెల్లింపులు, నూతన రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, సోలార్ విద్యుత్ కేం ద్రాలు, ఆర్టీసి బస్సులు ఇస్తున్నామని తెలిపారు. సోలార్ విద్యుత్ను రెడ్ కో సంస్థ ద్వారా తిరిగి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. మహిళా సంఘా ల ద్వారా ధాన్యం కొనుగోలు చేశామని, ప్రభుత్వ ఉద్దేశ్యం, లక్ష్యంగా మహిళల ఆర్థికాభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. మహిళ సంఘాలకు రూ.10 లక్షల రూపాయలు ప్రమాద భీమా, రుణ భీమా రూ.22 లక్షలు, బ్యాంకు లింకేజీ రూ. 40.కోట్ల 45 లక్షలు, వడ్డీ లేని రుణాలు రూ.7 కోట్ల 76 లక్షలు పంపిణీ చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 3532 మహిళా సంఘాలలో 39,212 మంది సభ్యులున్నారని తెలిపారు. మహిళలు తలుచుకుంటే చేయలేనిది ఏమీ ఉండదని ఇంట్లో వంట నుండి పిల్లల విద్యాభ్యాసం వరకు అన్నింటిలోనూ మహిళలు ముందుంటారని తెలిపారు. గత పది సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వం మహిళలకు పైసా కూడా వడ్డీలేని రుణాలు ఇవ్వలేదని గుర్తు చేశారు. అవసరాన్ని బట్టి రుణాలు, వనరులు సమకూర్చి మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసి వ్యాపార వేత్తలుగా తయారు చేయన్నున్నట్లు తెలిపారు. మీ శక్తి, యుక్తికి వాణిజ్య, వ్యా వార, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం గొప్ప ఆలోచనలతో ముందుకు పోతున్నట్లు తెలిపారు. మ హిళా సంఘాల ద్వారా 3 కోట్ల రూపాయలతో సోలార్ విద్యుత్ ప్లాంట్స్ హసన్ పర్తిలో ఏర్పాటు చేస్తున్నామని, తద్వారాప్రభుత్వానికి విద్యుత్ విక్రయించి సంఘాల సభ్యులకు ఆదాయం సమకూర్చేల చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. హసన్ పర్తి, పర్వతగిరి, వర్ధన్నపేట లోని 3 మహిళా సమాఖ్యలకు కోటి 18 లక్షల వ్యయంతో 3 ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేయించి మహిళలచే ఆర్టీసీ కు అద్దెకు ఇవ్వనున్నట్లు తెలిపారు. డిఆర్డీవో ఆధ్వర్యంలో 16 కేంద్రాల ద్వారా165 మందికి మహిళలకు కట్టుమిషన్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాళా సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులకు ప్రభుత్వమే మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేస్తుస్తున్నామని, రెండు వందల లోపు ఉచిత విద్యుత్తు, రూ. ఐదు వందలకు గ్యాస్, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రైతులకు రుణమాఫీ, 9 రోజులలో 9వేల కోట్లు రైతు భరోసా, రేషన్ దుకాణాల ద్వారా పేదలకు సన్నబియ్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు.నియోజకవర్గంలో ఇప్పటివరకు 1010 నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు 3850 మందిని అదనంగా రేషన్ కార్డులలో పేర్లు నమోదు చేసి మొత్తం 4860 నూతన రేషన్ కార్డులు సభా వేదిక ద్వారా లబ్ధిదారులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని దరఖాస్తు చేసుకున్న అర్హత గల ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని అన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేసి నాకంటూ సొంత ఇల్లు ఉండాలనేది కల గానే మిగలకుండా ఇందిరమ్మ ఇండ్లను విడతల వారిగా మంజూరు చేస్తూ నిరుపేదల కలలను నిజం చేసిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. మహిళలు రానున్న రాజకీయాల్లో మహిళలకే ప్రాధాన్యం ఇచ్చుటకు ముఖ్యమంత్రి కంకణబద్ధులై ఉన్నారని అన్నారు.అనంతరం స్వయం సహాయక సంఘాలచే ప్రదర్శించిన ఉత్పత్తులను కలెక్టర్, ఎమ్మెల్యే లు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, సెర్ఫ్ డైరెక్టర్ నవీన్, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీవోలు కౌసల్యాదేవి, మెనా శ్రీను,ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి తహశీల్దార్లు, ఎంపీడీవోలు, నాలుగు మండలాల సింగిల్ విండో చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాలు సభ్యులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు కె. ఉమా మహేశ్వరీ రెడ్డి ఇంట్లో

# ఆషాడ మాస గోరింటాకు వేడుకలు

బుద్వేల్, జూలై16(నమస్తే ఉదయం): ఆషాడ మాసం లో ప్రతి మహిళ గోరింటాకు పెట్టుకోవడం ఆనవాయితీ అని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు కె ఉమా మహేశ్వరీ రెడ్డి అన్నారు. ఆషాడ మాసం ను పురస్కరించుకుని రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్ గూడ లోని తన నివాసంలో బుధవారం మహిళలతో కలసి ఆమె గోరింటాకు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కె ఉమా మహేశ్వరీరెడ్డి మాట్లాడుతూ, ఆషాడమాసం సందర్భంగా మహిళలు చేతులకు గోరింటాకు పెట్టుకోవడమనే సాంప్రదాయం మన సంస్కృతి గొప్పతనాన్ని చాటిచెబుతుందన్నారు. ఆషాడం గోరింటాకు వేడుకలు ప్రతి ఒక్కరి కుటుంబాలకు అనందం. ఆయూష్య, ఆరోగ్యం తీసుకురావాలని అమ్మవారిని వేడుకుంటున్నానన్నారు. చుట్టు ప్రక్కల ప్రాంతాల నుంచి తరలివచ్చిన మహిళలు ఆట పాటల మధ్య, జానపద గీతాల మధ్య ఆహ్లాదంగా గడుపుతు గోరింటాకు వేడుకలలో పాల్గొనారు. ఈ వేడుకలలో కె. ఉమా మహేశ్వరీరెడి తోబీజేపీ రంగారెడ్డి జిల్లా మహిళా విభాగం కార్యదర్శి మేకల వనితారెడ్డి, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.




బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు కె ఉమా మహేశ్వరి రెడ్డి నివాసంలో జరిగిన ఆషాఢ మాస గోరింటాకు వేడుకలలో పాల్గొన్న మహిళా మూర్తులు




సదస్సులో పాల్గొన్న వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు

## ఏఈ డిజిటల్ నైపుణ్యాల ద్వారా యువశక్తి సాదన సదస్సులో పాల్గొన్న వ్యవసాయ వర్శిటీ విద్యార్థులు

బుద్వేల్, జూలై16(నమస్తే ఉదయం) : ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని రాష్ట్రపతి నిలయంలో మంగళవారం ఏఐ, డిజిటల్ నైపుణ్యాల ద్వారా య వశక్తి సాధన అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ వర్శిటీ విద్యార్థులు పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ సదస్సు చిన్న, మద్య తరహా పరిశ్రమల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. సంగారెడ్డి అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ విద్యార్థులు తయారు చేసిన బహుళ ఉపయోగ వ్యవసాయ యంత్రం, పాలెం వ్యవసాయ కళాశాల విద్యార్థులు రూపొందించిన మట్టి పర్యవేక్షణ కిట్లను ఈ సందర్భంగా ప్రదర్శించారు. ఈ సదస్సులో విద్యార్థులు సలీంపాషా, తేజశ్రీ, శ్రీజ. కావ్య, ప్రవళిక లు పాల్గొన్నారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ. ఈ సదస్సు యువత లో సృజనాత్మకత, సాంకేతికత అవగాహన పెంపొందించేదిగా ఉందన్నారు.




ఫ్రై డే డ్రై డే గురించి మహిళలకు అవగాహన కల్పిస్తున్న రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె రవికుమార్

## వారంలో ఒక రోజును డ్రై డేగా పాటించాలి

### డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్

బుద్వేల్, జూలై16(నమస్తే ఉదయం) : దోమల నివారణకు, విష జ్వరాల నుంచి కా పాడుకోవడానికి ప్రతి ఒక్కరు వారంలో ఒక రోజు డ్రైడే గా పాటించాలని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్ తెలిపారు. బుధవారం హైదర్ గూడ లో ఆయన మహిళలతో సమాశమైనారు. ప్రతి ఇంట్లో మహిళలే అన్ని పనులను చూసుకుంటారని గుర్తు చేశారు. అదే సమయంలో ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండ జాగ్రత్తలు తీసుకోవడం మంచిదన్నారు. ఇంటి పెరటి తొట్లలో నీరు లేకుండ చూసుకోవాలన్నారు. నీటి లో దోమ లార్వా పెరిగి దోమగా మారి అది కుట్టినప్పుడు చిష జ్వరాలు ప్రబలే ప్రమాదముందన్నారు. అంతేకాకుండ ప్రతి వారం ఒక రోజు ముఖ్యంగా శుక్రవారం రోజు న డ్రై డే గా పాటించాలన్నారు. ఇంట్లో నీరు నిల్వ చేసుకోవడానికి ఉపయోగించే పాత్రలు, నీటి సంపు, డ్రమ్ములు ఒక రోజు ఖాళీగా పెట్టుకున్నట్లయితే దోమ లార్వా ఏర్పడిన అది నాశనమౌతుందన్నారు. ఈ విషయంలో మహిళలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.



ప్రేమావతి పేట్ నుంచి వ్యవసాయ విశ్వవిద్యాలయం లోపల ఉన్న అమ్మ వారి దేవాలయాలకు దారి వదులుతున్న అధికారులు

## దేవాలయాలకు రోడ్డును వదిలిన అధికారులకు, సహకరించిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన ప్రేమావతి పేట్ బస్తీ ప్రజలు

బుద్వేల్, జూలై16(నమస్తే ఉదయం): ప్రేమావతిపేట్ బస్తీ ప్రజలు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆవరణలో ఉన్న అమ్మవారి దేవాలయాలకు వెళ్లడానికి వీలుగా ఆరు ఫీట్ల రోడ్డును వదిలిన వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య, రిజిస్ట్రార్ డాక్టర్ జీఈసీచ్ విద్యాసాగర్ లకు బస్తీ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. వైస్ చాన్సలర్ తో మాట్లాడి రోడ్డు మార్గాన్ని వదిలేలా చూసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ కు ప్రత్యేక కృ తజ్ఞతలను తెలుపుతున్నట్లు తెలిపారు. బోనాల ఉ త్సవాలకు ఇదే మార్గంలో ప్రేమావతిపేట్ బస్తీ ప్రజలు వెళ్లి అమ్మవారి దేవాలయాలలో బోనాలు సమర్పిస్తారని, రోడ్డు మూసివేయడంతో చాలా ఇబ్బందిగా ఉండేదన్నారు. ఎమ్మెల్యే టీ ప్రకాశ్ గౌడ్ కు, వర్శిటీ ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపిన వారిలో ప్రేమావతిపేట్ కు చెందిన గోల్కొండ రాజ్ కుమార్, ఎడ్లకాడి సూర్యం, లేవీరాజ్, చం ద్రశేఖర్, ఎ.నర్సింహ్మ, సుమన్, సుభాష్, ఉపేందర్ తదితరులు ఉన్నారు.

## హైబ్రిడ్ వరి విత్తనోత్పత్తి పెంచడంపై జరిపిన పరిశోధనల ఆవిష్కరణలకు గాను వ్యవసాయ వర్శిటీ పరిశోధన సంచాలకులు డాక్టర్ మరాఠి బలరాంకు మూడు దేశాల పేటేంట్లు



బుద్వేల్, జూలై16(నమస్తే ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకులు డాక్టర్ మరాఠి బలరాం కు హైబ్రిడ్ వరి పరిశోధనలలో జరిపిన ఆవిష్కరణలకు గాను తాజాగా ఫిలిప్పైన్స్ ప్రభుత్వ పేటేంట్ మంజూరైంది. ఇప్పటికే ఇదే అంశానికి సంబందించి ఆయనకు అమెరికా, భారతదేశాల పేటేంట్ హక్కులు కూడా లభించాయి. ఫిలిప్పైన్స్ లోని అంతర్జాతీయ వరి పరిశోధన సంస్థ (ఇర్రి) లో చేసిన పరిశోధనలకు గానే ఈ పేటేంట్ దక్కింది. 2036 జూన్ 5వ తేదీ వరకు ఈ పేటేంట్ చెల్లుబాటు అవుతుంది. ఈ ఆవిష్కరణ ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థలు హైబ్రిడ్ వరి విత్తనాల ఉత్పత్తి పెంచడానికి వీలు ఏర్పడుతుంది. తద్వార హైబ్రిడ్ వరి విత్తనాలు రైతులకు తక్కువ ధరలకే లభిస్తాయి. దాని వల్ల ఎక్కువ విస్తీర్ణంలో హైబ్రిడ్ వరి సాగు చేయడానికి అవకాశం ఏర్ప డుతుందని డాకర్ మరాఠి బలరాం వివరించారు. పొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య మరాఠి బలరాం ను అభినందిం చారు.



జూలై 15 , 16 తేదీల్లో ఘట్కేసర్ లోని రాష్ట్రీయ విద్యా విహార్ స్కూల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రశిక్షణ శిభిరం జరిగింది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి పాల్గొని ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు, మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, రాష్ట్ర ప్రశిక్షణ కన్వీనర్ ఓ శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర ప్రశిక్షణ శిబిర సభ్యులు వై శ్రీధర్ లు పాల్గొన్నారు.




ఆల్ యూనివర్సిటీస్ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు గా నియమితులైన ఎం శ్రీనివాస్ యాదవ్ ను అభినందిస్తున్న ఫెడరేషన్ ప్రతినిధులు

## ఆల్ యూనివర్శిటీస నాన్ టీచింగ్ ఎంప్లాయిస ఫెడరేషన్ అధ్యక్షులుగా మజ్జిగ శ్రీనివాస్ యాదవ్ నియామకం



మజ్జిగ శ్రీనివాస్ యాదవ్

బుద్వేల్, జూలై16(నమస్తే ఉదయం): తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని విశ్వవిద్యాలయాల నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులుగా అధ్యక్షులుగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు మజ్జిగ శ్రీనివాస్ యాదవ్ నియమితులైనారు. ఈ మేరకు బుధవారం రాజేంద్రనగర్ లో సమావేశమైన ఆల్ యూనివర్శిటీస్ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ పూర్వ అధ్యక్షుడు జ్ఞానేశ్వర్. సెక్రటరీ జనరల్ సామ అమృత్ రెడ్డి , గౌరవ అధ్యక్షుడు మహేశ్, ప్రధాన కార్యదర్శి తిరుపతి, వివిధ విశ్వవిద్యాలయాల ప్రతినిధులు ప్రేంకుమార్, ఎం.డీ షర్ఫుద్దీన్, పోతురాజు యాదయ్య లు ఎం.శ్రీనివాస్ యాదవ్ ను ఆల్ యూనివర్శిటీస్ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడుగా నియమిస్తు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఎం.శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, తాను ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం బోధనేతర సంఘం అధ్యక్షునిగా, రాజేంద్రనగర్ తాలూకా ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ గా కొనసాగుతున్నానన్నారు. తనపై నమ్మకముంచి రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల ఫెడరేషన్ కు కూడా తనను అధ్యక్షునిగా నియమించడం సంతోషకరమన్నారు. నిరంతరం విశ్వవిద్యాలయాల ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానన్నారు. ఎం.శ్రీనివాస్ యాదవ్ అల్ యూనివర్శిటీస్ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షునిగా నియమితులైనందుకు రాజేంద్రనగర్ కు చెందిన ఉద్యోగ సంఘాల నాయకులు ఎం.రాజు, ఎస్.జయరాం, ఎస్ కె నజీర్ లు హర్షం వ్యక్తం చేశారు.

# ఆశా వర్కర్లపై మెడికల్ ఆఫీసర్, ఏఎన్ఎంల వేదింపులు ఆపాలి: సీఐటీయు

బుద్వేల్, జూలై16(నమస్తే ఉదయం) ఆశా వర్కర్ల పై మెడికల్ ఆఫీసర్, ఏఎన్ఎం ల వేదింపులు ఆపాలని, అధనపు పనులను ఆశా వర్కర్లకు చెప్పవద్దని తెలంగాణ ఆశా వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు జి.కవిత అన్నారు. రాజేంద్రనగర్ మం డలంలోని ఆశా వర్కర్ల సమస్యలపై బుధవారం శివరాంపల్లి లో గల రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటేశ్వర్ రావు కు వినతి పత్రం అందజేశారు. ఏఎన్ఎం లు రాయాల్సిన రిజిస్టర్లు ఆశా వర్కర్లతో రాయిసు న్నారని ఇది మంచి పద్దతి కాదన్నారు. ప్రతి నెల ఏఎన్సీలు 25 చేయాలని టార్గెట్ విధిస్తున్నారన్నారు. చెత్త కుండీల దగ్గరకు వెళ్లి సెల్ఫీ పెట్టమని చెబుతున్నారని వాపోయారు. రాజేం ద్రనగర్ ప్రైమరీ హెల్త్ సెంటర్, కాటేదాన్ మెడికల్ ఆఫీసర్ వేదింపుల కారణంగా ఆశా వర్కర్ లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఆశాల పై ఏఎన్ం వేదింపులు ఆపాలని, ఆధార్ కార్డు టార్గెట్లను ఆశాల నుంచి తీసివేయాలన్నారు. సెల్ఫోన్ కు నెట్ కోసం కావాల్సిన బ్యాలెన్స్ ఇవ్వాలన్నారు. నెట్ బ్యాలెన్స్ కు డబ్బులు ఇవ్వకుండ పనిచేయమంటే ఎలా అని ప్రశ్నించారు. ఆశాల డిమాండ్లు విన్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి సానుకూలంగా స్పం దించి ఆశాల పనులు కాకుండ ఇతర పనులు చేబుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఆశా వర్కర్ల సంఘం నాయకులు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయు రం గారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జె.రుద్రకుమార్, నాయకులు భాస్కర్, లక్ష్మీరాణి, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.




ర్యాలీగా శివరాం పల్లి లో గల రంగారెడ్డి జిల్లా డీ ఎం హెచ్ ఓ కార్యాలయానికి వస్తున్న ఆశా వర్కర్లు, సీ ఐ టీ యు నాయకులు

### పాశ మైలారం సిగాచి పరిశ్రమలో మరణించిన కుటుంబాలకు న్యాయం చేయాలి : చంద్రమోహన్

పాశ మైలారం సిగాచి పరిశ్రమలో మరణించిన కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని సీఐటీయు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం.చంద్రమోహన్ డిమాండ్ చేశారు. అదే సమయంలో కాటేదాన్ లో ఉన్న పరిశ్రమలలో రక్షణ చర్యలు ఉండేటట్లు చూడాలన్నారు. కార్మికుల చేత 12 గంటల పాటు పనులు చేయించుకుంటున్నారని, ఆ విధానాన్ని ఆపాలన్నారు. వలస కార్మిక చట్టాలను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# ఆహార భద్రత కార్డుల పంపిణీ ఇది నిరంతర ప్రక్రియ

## కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

ఆహార భద్రత కొత్త రేషన్ కార్డుల ను పంపిణీ చేసిన శాసనసభ్యులు, కలెక్టర్

ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే..మొట్టమొదటి గా జనగాంలో ప్రారంభమైన పంపిణీ

ప్రజా సంక్షేమానికి కట్టుబడిన ప్రభుత్వం

నియోజకవర్గ అభివృద్దే నా ఎజెండా

స్టేషన్ ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి

చిరకాల వాంఛ నెరవేరింది



జనగామ, జులై 16 (నమస్తే ఉదయం): చరిత్రలో నిలిచిపోయే విధంగా సంక్షేమ పథకాలు కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే అమలు అవుతున్నాయని స్టేషన్ ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు జాఫర్గడ్ మండలంలో తాసిల్దార్ కార్యాలయంలో ఆహార భద్రత కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది.ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు కడియం శ్రీహరి,జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ... ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు పెట్టుకున్న ఆశలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం నడుస్తుందన్నారు. గత పది సంవత్సరాలుగా ఎంతోమంది నిరుపేదలు రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారని...వారికిరేషన్ కార్డులను పంపిణి చేసి మనస్ఫూర్యాన్ని అందించాలని ఈ నెల 14 న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కొత్త రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టారన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే మొట్టమొదటిసారిగా జనగామ జిల్లాలోని జఫర్గఢ్ మండలం లో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈరోజు ఒక పండుగ వాతావరణం నెలకొందని....గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డు ల కోసం తహసీల్దార్ కార్యాలయం చుట్టూ లబ్ధిదారులు తిరుగుతూ ఇబ్బందులు పడే వారని...ప్రభుత్వం ఏర్పడగానే.. ప్రజాపాలన లో, మీ సేవ లో అలాగే నేరుగా అధికారులకు రేషన్ కార్డు మంజూరు కోసం వచ్చిన దరఖాస్తుల విచారణ అనంతరం అర్హులైన వారికి పంపిణి చేస్తున్నామన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే మొట్టమొదటి గా పేద లబ్ధిదారులకు రేషన్ కార్డు లను పంపిణి చేసేందుకు కృషి చేసిన కలెక్టర్, అదనపు కలెక్టర్ జిల్లా యంత్రాంగాన్ని ఈ సందర్భంగా శాసనసభ్యులు అభినందించారు. పేదల కోసం వినూత్న సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి.. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందన్నారు. నేడు మహిళలు ఎంతో ఆనందం గా వారి అవసరాల కోసం ఉచిత బస్సు సౌకర్యాన్ని వాడుకుంటూన్నారని.. అలాగే పేద వాళ్ళకు 200 యూనిట్ ల వరకు కరెంట్ ను ఉచితంగా ప్రభుత్వం ఇస్తుందన్నారు.పేద వాళ్ళు కూడా కడుపు నిండా అన్నం తినాలని ఆహార భద్రత కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణి చేస్తున్నామన్నారు.. ఇది చరిత్ర లో మిగిలిపోయే నిర్ణయమన్నారు. ఇల్లు లేని నిరుపేదోళ్లకు.. ఇల్లు మంజూరు చేసి ప్రతీ ఇంటికి 5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తుందన్నారు. అర్హులై ఉండి , ఇల్లు మంజూరు కానీ వాళ్ళు ఇంకా ఉన్నారని...వాళ్లకు కూడా రెండవ విడత లో ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామన్నారు.ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాల అమలు కేవలం మన తెలంగాణ లోనే జరుగుతున్నాయన్నారు. రైతులను అప్పుల ఊబి లో నుండి బయట కు తీసుక రావాలని..పంట రుణాలు అందించామని..సన్నాలని పండించాలని ప్రభుత్వం రైతుకు క్వింటాల్ కి 500 బోనస్ కూడా ఇస్తుందన్నారు.త్వరలోనే అర్హులైన వారికి వితంతు, వృద్ధాప్య పెన్షన్ లను అందిస్తామన్నారు. 8 లక్షల కోట్ల అప్పు ఉన్న.... సంక్షేమ పథకాలను ఆపకుండా ప్రభుత్వం ముందుకు తీసుకుపోతున్నదన్నారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం కి పెద్ద ఎత్తున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధులను మంజూరు చేస్తున్నారన్నారు. త్వరలోనే అన్ని రోడ్లకు మరమ్మత్తులు చెపడతామని,డబల్ రోడ్ నిర్మాణాలు జరుగుతాయాన్నారు. వచ్చే రెండు నెలల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులు ప్రారంభమవుతాయన్నారు. సంవత్సరం లోపు నియోజకవర్గ రూపురేఖలు మారుతాయన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ.... ఎందరో నిరుపేదల చిరకాల వాంచ నెరవేరిందన్నారు.రెండు విడుతలలో రేషన్ కార్డులను అందించేందుకు కార్యాచరణను మొదలుపెట్టామన్నారు.మీ సేవలో పెండింగ్ ఉన్న దరఖాస్తులతోపాటు రెగ్యులర్ గా వచ్చే దరఖాస్తులను కూడా విచారించామని.. అలాగే ప్రజాపాలన,గ్రామ సభలో వచ్చిన దరఖాస్తు లను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి ఈరోజు నుంచి జిల్లాలో కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామన్నారు.అన్ని విధాలుగా అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందించే విధంగా అధికారులు కృషి చేశారన్నారు.జాఫర్గడ్ మండలం కి సంబంధించి.. 648 కొత్త రేషన్ కార్డు లను పంపిణి చేస్తున్నామన్నారు అలాగే 859 మంది ని కొత్తగా రేషన్ కార్డు లో చేర్చామన్నారు. ఒక్క జఫర్గడ్ మండలంలో . 7లక్ష 49 వేల కేజీ ల సన్న బియ్యం పంపిణి చేస్తున్నామన్నారు.జిల్లా మొత్తం 1,63,283 కార్డు లు ఉండగా... 7,604 మందికి కొత్త రేషన్ కార్డులు 14880 మంది ని కొత్తగా రేషన్ కార్డు లో నమోదు చేశామన్నారు.ఇది నిరంతరం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు పంపిణీ చేస్తామన్నారు. అనంతరం మండలం లోని ఇంటర్ కాలేజ్ లో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా స్థానిక శాసనసభ్యులు కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్,డైరెక్టర్లు, ఆర్డిఓ, సివిల్ సప్లై అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టెక్కలయ్య దర్గా అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేకు జిఎంఆర్‌కు వినతి



కొత్తకోట, జూలై 16(నమస్తే ఉదయం) మున్సిపాలిటీ కేంద్రంలోని శివారులో వెలసిన భక్తుల ఇలవేల్పు జింద షా వలి..హజ్రత్ సయ్యద్ వాహెద్ షా ఖాద్రి (టెక్కలయ్య) దర్గాకు ఎమ్మెల్యే నిధుల నుండి దర్గా అభివృద్ధి నిధులు మంజూరు చేయాలని దర్గా పీఠాధిపతి సయ్యద్ మొహమ్మద్ అబ్దుల్ వహీద్ ఖాద్రి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు.వచ్చే నెల ఆగస్టు 14,15,16 తేదిలలో ఉర్సు ఉత్సవాలు కొనసాగనున్నాయని అంతకంటే ముందు టెక్కలయ్య దర్గా వద్ద అసంపూర్తిగా ఉన్న కాంపౌండ్ వాల్ మరియు వంట శాలకు షెడ్ ఏర్పాటు చేసి ప్రస్తుత వర్షాలకు భక్తులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని కోరగా. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని మున్సిపల్ కమీషనర్ సైదయ్య తో మాట్లాడి. టెక్కలయ్య దర్గా వంటశాల షెడ్ నిర్మాణంకు వెంటనే 5లక్షలు మంజూరు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా దర్గా పీఠాధిపతి సయ్యద్ మొహమ్మద్ అబ్దుల్ వహీద్ ఖాద్రి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## రైతుకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే జిఎంఆర్

దేవరకద్ర ( మదనపురం), జూలై 16(నమస్తే ఉదయం) రైతుకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు జిఎంఆర్ అన్నారు. బుధవారం మండలం సరళ సాగర్ ప్రాజెక్టు లెఫ్ట్ కెనాల్ నుండి ఆయకట్టు పంట పొలాలకు అధికారులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలసి సాగు నీటిని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... సకాలంలో వర్షాలు కురవడం, రైతుల పంట పొలాలకు నీటిని విడుదల చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.



సరళ సాగర్ ప్రాజెక్టు లెఫ్ట్ కెనాల్ నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్



## భవిత కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్


పిల్లల అవసరాలకు తగ్గట్టు వసతులు ఉండాలి

దివ్యాంగులకు అండగా భవిత కేంద్రాలు

కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ, జులై 16 (నమస్తే ఉదయం): సమాజం లో మనోట్కస్థైర్యంతో ముందుకెళ్లాలనే యోచనతో దివ్యాంగులకు భవితకేంద్రాలు శిక్షణనందిస్తున్నాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. బుధవారం స్టేషన్ ఘనపూర్ లోని జడ్పీ హై స్కూల్ ప్రాంగణంలో ఉన్న భవిత కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. భవిత కేంద్రంలో ఉన్న వసతులను పరిశీలించి... పిల్లల సామర్థ్యలను కలెక్టర్ తెలుసుకున్నారు. టాయిలెట్ నిర్మాణాన్ని పరిశీలించి..కొన్ని మార్పులు చేయాలని ఆర్ అండ్ బి డి.ఈ సతీష్ కి కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని భవిత కేంద్రాలలో మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు నిధులను మంజూరు చేశామన్నారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లల జీవితాలను మెరుగుపరచడంలో భవిత కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని.. దివ్యాంగ పిల్లలు సమాజంలో మరింత చురుగ్గా పాల్గొనేలా, స్వతంత్రంగా జీవించేలా దోహదపడతాయన్నారు. అన్ని భవిత కేంద్రాల్లో విద్యార్థుల నమోదును పెంచాలని ఎంఈఓ లకు ఆదేశాలు ఇచ్చామన్నారు.పిల్లలకు కొత్త ఆట వస్తువులను అలాగే కృత్యాధారిత అభ్యసన పుస్తకాలను మార్చ్ లో పంపిణీ చేశామన్నారు త్వరలో డిజిటలైజేషన్ కి కూడా ప్లాన్ చేస్తున్నట్టుగా తెలిపారు.సాధారణ విద్యార్థులతో పాటు భవిత కేంద్రాలలో ఉండే పిల్లల విద్యకు కూడా అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అన్ని భవిత కేంద్రాలలో పిల్లల విద్య కి తగ్గట్టు అలాగే.. వారికి నచ్చే విధంగా ఆకర్షణీయంగా ఉండేలా పెయింటింగ్ లు వేపిస్తున్నామన్నారు.దివ్యాంగులకు ఇబ్బంది లేకుండా టాయిలెట్స్ నిర్మాణాలు ఉండాలన్నారు.భవిత కేంద్రాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి కావాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్,ఎంపీడీవో, జడ్పీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, భవిత కేంద్ర టీచర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ మృతి పట్ల జనగామ కవులు కళాకారుల సంతాపం



జనగామ,జూలై 16( నమస్తే ఉదయం): తెలంగాణ ఉద్యమకారులు, బీసీ పోరాట యోధులు, కవి రచయిత ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ మృతిపట్ల జనగామ జిల్లా కవులు కళాకారులు సంయుక్తంగా బుధవారం సంతాపం ప్రకటించారు. బుధవారం ఉదయం అనారోగ్యంతో హైదరాబాదులో మరణించారు. వీరు జనగామ జిల్లా పాలకుర్తి ,గూడూర్ గ్రామానికి చెందినవారు.ఆధిపత్య పెత్తందారీ విధానంపై అలుపెరుగని పోరాటం చేస్తూ వచ్చిన ప్రభంజన్ యాదవ్ జ్యోతిరావు పూలే,సావిత్రిబాయి పూలే ,బాబా సాహెబ్ అంబేద్కర్ మహనీయుల సిద్ధాంతం కోసం పోరాడారు. అన్ని రంగాల్లో మహిళలకు సమానమైన వాటా కోసం చివరి శ్వాస వరకు ఒక సామాజిక కార్యకర్తగా ఉద్యమం చేసిన ధైర్య దీశాలి. బహుజన మేధావి, తత్వవేత, అంతకుమించి గొప్ప మానవతవాది.ఈనాడు పేపర్ లో ఎడిటర్ గా ప్రారంభమైన తన జీవిత ప్రస్థానం, అనేక పత్రికల్లో ఎడిటర్ గా, చీఫ్ ఎడిటర్ గా పని చేస్తూనే ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ ఆఫీసర్ గా,ప్రొఫెసర్ గా సేవలందించారు. ఎక్కడ రాజీ పడకుండా బహుజన హక్కుల సాధన కోసం బీసీల రాజ్యాధికారం కోసం సామాజిక తెలంగాణ సాధన సమితి, మండల్ మహోద్యమం, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత మండల్ టి.వి, తెలంగాణలో ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీ అనివార్యం, ఈ మధ్యకాలంలో మహనీయుల జాతర ఇలా అనేక వేదికల ద్వారా బహుజన సమాజ మార్పు కోసం, బీసీల రాజ్యాధికారం కోసం అనునిత్యం తన ఉపన్యాసాల ద్వారా,జానపద బాణీలో పాటల ద్వారా, కథలు,కవిత్వ రచనలు,కరపత్రాల, పుస్తకాల, సామాజిక వేదికల ద్వారా, టీవీ ఇంటర్వ్యూల ద్వారా సమాజాన్ని అనునిత్యము చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి. అమోఘమైన మేధస్సు,ఆంగ్లం,తెలుగు భాష పై వీరికి ఉన్న పట్టుతో వీరు రాసిన వ్యాసాల,రచనల ద్వారా అనేక మందికి అనేక రంగాల్లో ఉన్నతమైన స్థాయిలో అవకాశాలు రావడం జరిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో బీసీల రాజ్యాధికార ఆకాంక్ష ఉద్యమం బలపడడానికి వీరు చేసిన కృషి అనిర్వచనీయం. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమం రాజ్యాధికార సాధన కోసం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న ఈ తరుణంలో ఇలాంటి బీసీ రాజకీయ ఉద్యమ మేధావిని కోల్పోవడం తెలంగాణ, బీసీ సమాజానికి తీరని లోటు అని జనగామ కవులు కళాకారుల అభిప్రాయపడ్డారు. తన భౌతిక కాయాన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీకి రాసిచ్చిన గొప్ప త్యాగశీలి, బహుజన సేవారత్న ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ ఆశయాలను కొనసాగిస్తాం అని, వారి మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సంతాపాన్ని ప్రకటించిన వారిలో పెట్లోజు సోమేశ్వరాచారి, జి. కృష్ణ, అయిలా సోమనరసింహచారి, పానుగంటి రామమూర్తి, కోడం కుమారస్వామి, నక్క సురేష్, గడ్డం మనోజ్ కుమార్,లగిశెట్టి ప్రభాకర్, పొట్టబత్తిని భాస్కర్, నిమ్మ జైపాల్ రెడ్డి డాక్టర్ వేముల సదానందం, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, చిలుమోజు సాయికిరణ్, రంగరాజు ప్రసాద్,కె. జగదీశ్వరి, కొట్టె శ్రీలత, బుదారపు లావణ్య తదితరులు ఉన్నారు.



కొత్తకోట పట్టణ కేంద్రంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## కొత్తకోట మున్సిపల్ అభివృద్ధికి త్వరలో రూ .15 కోట్ల నిధులు: ఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట, జూలై 16(నమస్తే ఉదయం)15 కోట్ల నిధులతో కొత్తకోట ను అభివృద్ధి చేస్తామని దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు జిఎంఆర్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో జరిగిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ...2021,2022, పెండింగ్ లో ఉన్న 26 లక్షల జీతాలు మంజూరు చేయించి బాధ్యత నాదన్నారు.ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ...కొత్తకోట ను శుభ్రంగా ఉంచండి ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురండి,బిమున్సిపల్ సిబ్బంది ప్రభుత్వం లో భాగస్వాములు ప్రభుత్వానికి మాట వస్తే మీకు మాట వచ్చినట్లే అని మీకు మాకు జీతాలు ఇచ్చేది ప్రభుత్వం అని ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు.2021జూన్ నుండి,2022మే వరకు పెంచిన జీతాల పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు,సానిటరీ విభాగంలో సిబ్బంది కొలతను త్వరలో 15 మంది కొత్త ఎంప్లాయిస్ ని నెల రోజులలో నియామకాలు భర్తీ చేద్దాం అని అన్నారు పెండింగ్ ఉన్న 26 లక్షల జీతాలను త్వరలో మంజూరు చేయించే బాధ్యత నాది అని అలాగే కొత్తకోట టౌన్ శుభ్రంగా ఉంచే బాధ్యత మీదని మున్సిపల్ సిబ్బందికి ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు, మున్సిపల్ సిబ్బంది ఎమ్మెల్యే కి శాలువాతో సన్మానించి సంతోషంతో కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సైదయ్య , మదనపూర్ మార్కెట్ చైర్మన్ పల్లెపాగా ప్రశాంత్ , మాజీ డైరెక్టర్ ఎం వెంకటేశ్వర్ రెడ్డి, కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీచుపల్లి యాదవ్ , పి అరుణ శ్రీనివాస్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు పాపయ్య గారి కృష్ణారెడ్డి, బోయేజ్ , మాజీ కో ఆప్షన్ సభ్యులు మిషేక్ , రావుల సురేందర్ రెడ్డి . రావుల కరుణాకర్ రెడ్డి , సుభాష్, వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు,



డిజిపిజితేందర్ కు ఫిర్యాదు చేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

## ప్రోటోకాల్‌ను విస్మరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, జూలై 16(నమస్తే ఉదయం) తెలంగాణ రాష్ట్ర పోలీసు ముఖ్య కార్యాలయం హైదరాబాద్ లో డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డి జి పి) డాక్టర్ జితేందర్ ని కలిసి నిన్న శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ అల్వాల్ లో జరిగిన బోనాల పండుగ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రోటోకాల్ ఉల్లంఘన వివాదంపై డి జి పి కి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఫిర్యాదు చేశారు. కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్ గౌడ్, నాయకులతో కలిసి వినతి మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అందజేశారు అందుకు డి జి పి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో లడ్డు నరేందర్ రెడ్డి, అనిల్ కిషోర్ గౌడ్, పవన్, ప్రశాంత్ రెడ్డి, రేవంత్ రెడ్డి అరుణ్ , తదితరులు పాల్గొన్నారు.సైబరాబాద్ సీపీ కి ఫిర్యాదు... సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ని కలిసి నిన్న శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ అల్వాల్లో జరిగిన బోనాల పండుగ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రోటోకాల్ ఉల్లంఘన వివాదంపై సైబరాబాద్ కమిషనర్ కి కార్పొరేటర్లు నాయకులతో కలిసి మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతి శ్రీనివాసరెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, బద్దం పరశురామ్ రెడ్డి,ఏకే మురుగేష్, లడ్డు నరేందర్ రెడ్డి , అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, హేమంత్ పటేల్, ఢిల్లీ పరమేష్, చిందం శ్రీనివాస్, శివ గౌడ్, మోసిన్, సందీప్, శైలేందర్, దినేష్, సుమన్ గౌడ్, సురేష్, పవన్ , ప్రశాంత్ రెడ్డి, రేవంత్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## మహిళల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం: ఎమ్మెల్యే జిఎంఆర్

ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్

కొత్తకోట, జూలై 16(నమస్తే ఉదయం) మహిళా అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు. బుధవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రం లోని రాయల్ ఫంక్షన్ హాల్ లో కొత్తకోట, మదనపురం మండలాల ఇందిరా మహిళా శక్తి సంబరాలలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి తో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే .జి. మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామానికి చెందిన గ్రామ మహిళా సంఘం సభ్యులు మహిళలు ఆర్థికంగా ఎదగాలని స్వశక్తితో నడవాలని వ్యాపార రంగంలో, ఉపాధి అవకాశాల్లో ముందుండాలని కోరుతూ గ్రామ సమీపంలో ఉన్న ఎన్.హెచ్44 జాతీయ రహదారి పక్కన ట్రక్ పార్కింగ్ కేటాయించిన స్థలంలో ఫుడ్ పిరమిడ్ రెస్టారెంట్ ఉన్నది.. ఆ స్థలంలో కొంత భాగాన్ని గ్రామ మహిళా సంఘాలకు కేటాయించి పెట్రోల్ బంకు గాని.. మహిళా శక్తి క్యాంటీన్ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేస్తే గ్రామంలోని మహిళలకు ఉపాధి అవకాశాలు ఉంటాయి అలాగే ఆర్థికంగా లాభపడతారని వినతి పత్రాన్ని ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి , జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుంత రమణ, కనిమెట్ట కాంగ్రెస్ అధ్యక్షుడు నరుకుల యాదగిరి, కోటేశ్వర్ రెడ్డి, నరుకుల శ్రీనివాసులు, సాయన్న గౌడ్, నాగేశ్వర్ రెడ్డి, మంద కన్నయ్య నరేందర్ దేవరాజ్ మహిళలు ఐ కే పి లీడర్ మంజుల, 45 మంది మహిళా సంఘాలు , నాయకులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733